క్లుప్తంగా

ఘనంగా బాలల దినోత్సవం

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బుధవారం బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడారు. నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని, అందుకే ఆయన పుట్టిన రోజున బాలల దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బాలభవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి, స్ఫూర్తి క్లబ్ అధ్యక్షురాలు హేమరెడ్డి, విశ్రాంత అధ్యాపకుడు హమీద్‌ఖాన్, ఇరిగి కోటేశ్వరి, పద్మారెడ్డి, ప్రమీల, ఎల్లయ్య, సత్యనారాయణ, ఉమ, అనిల్, సాయి, వీరయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



మాట్లాడుతున్న మందుల సామేల్

తుంగతుర్తి : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో తుంగతుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్, పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మానాపురం, రావులపల్లి, గొట్టిపర్తి, రామన్నగూడెంతండా, గాజుల తండా, సంగెం గ్రామాల నుంచి కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల అబ్జార్వర్ శాంతకుమారి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాలలక్ష్మి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధకిషన్‌రావు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తొండ గ్రామానికి చెందిన సర్పంచ్ నెమురుగొమ్ముల శాతవాహనరావు, మాజీ ఎంపీపీ జేరిపోతుల శోభారాణి, మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు బుధవారం సామేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోట, నర్సింహులగూడెం, ఈటూరు, ఫణిగిరి, నాగారంబంగ్లా, ఈటూరు గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు మంగళవారం మందుల సామేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈటూరు గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ, బీజేపీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పేరాల పూలమ్మ కాంగ్రెస్‌లో చేరారు.


బహుజన కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా

దురాజ్‌పల్లి : బహుజన కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చామకూరి నర్సయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశానని తెలిపారు. కానీ ఎన్నికల్లో పార్టీ అనుసరిస్తున్న విధానాలు నచ్చకపోవడంతో జిల్లా కార్యదర్శి పదవితోపాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీదే

తుంగతుర్తి : తుంగతుర్తి గడ్డ కాంగ్రెస్‌దే అని కాంగ్రెస్ జిల్లా నాయకుడు భాషపాంగు భాస్కర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధిష్టానం సూచన మేరకు తాను ఎన్నికల బరి నుంచి తప్పుకొని నామినేషన్ ఉపసంహరించుకున్నానని తెలిపారు. అధిష్టానం సూచన మేరకు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం బాధ్యత తీసుకుంటానని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బుక్కరాజు తిరుపతి, పత్తిపాక విజయ్ కుమార్, రాజు, మల్లేష్‌నేత, రమేష్, అజయ్ పాల్గొన్నారు.

మాణిక్‌రావ్ ఠాక్రే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాణిక్‌రావ్ ఠాక్రే

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం సర్పంచ్ పాలెల్లి సురేష్, మాజీ సర్పంచ్ జీడి వీరస్వామితోపాటు వంద మంది పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో గుడిపల్లి వెంకట్‌రెడ్డి, ఆదె రాంబాబు, సోనబోయిన లక్ష్మణ్, చిలమల పరమేష్ తదితరులు ఉన్నారు.

ముగిసిన వృత్తి నైపుణ్య శిక్షణ

నడిగూడెం : సిరిపురంలో 15 రోజులుగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్యంపై (భవన నిర్మాణంపై) నిర్వహిస్తున్న శిక్షణ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా శిక్షకుడు కరుణసాగర్ మాట్లాడుతూ గ్రామీణ భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ నాగరాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



నిర్వాహకులను సన్మానిస్తున్న లబ్ధిదారులు

పోటీలో ఉన్న అభ్యర్థులు వీరే..

- సూర్యాపేట నుంచి పోటీలో ఉన్నవారు ఇరవై మంది
- తుంగతుర్తి నుంచి పద్నాలుగు మంది



తుంగతుర్తిలోని ఆర్వో కార్యాలయం

సూర్యాపేట : సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 20 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినట్లు రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. బరిలో నిలిచిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. గుంటకండ్ల జగదీష్‌రెడ్డి (బీఆర్‌ఎస్), రాంరెడ్డి దామోదర్‌రెడ్డి (భారత జాతీయ కాంగ్రెస్), సంకినేని వెంకటేశ్వర్‌రావు (భారతీయ జనతా పార్టీ), వట్టె జానయ్యయాదవ్ (బహుజన సమాజ్ పార్టీ), చెరుకు కిరణ్‌కుమార్ (ధర్మ సమాజ్ పార్టీ), కిరణ్ వంగపల్లి (రిపబ్లిక్ సేన), తరాల ఆంజనేయులు (జనశంఖారావం), పల్లేటి రమేష్ (బహుజన ముక్తి పార్టీ), వరికుప్పల వెంకన్న (ఎంసీపీఐ (యూ)), లింగిడి వెంకటేశ్వర్లు (ప్రజావాణి), శిలోజు రాజశేఖర్ (యుగ తులసి), కొత్తపల్లి రేణుక (ఇండిపెండెంట్), చామకూరి నర్సయ్య (ఇండిపెండెంట్), వెంకటేశ్‌నాయక్ (ఇండిపెండెంట్), మట్టపల్లి లింగయ్య (ఇండిపెండెంట్), మర్రి నెహెమియా (ఇండిపెండెంట్), మారం వెంకటరెడ్డి (ఇండిపెండెంట్), ముప్పాను లింగారెడ్డి (ఇండిపెండెంట్), మురళి కందుల (ఇండిపెండెంట్), ఈశ్వర్ యాతాకుల (ఇండిపెండెంట్) సూర్యాపేట నుంచి ఎన్నికల బరిలో ఉన్నారు.

14 మంది పోటీలో..

తిరుమలగిరి : నవంబర్ 30న జరిగే తుంగతుర్తి అసెంబ్లీ ఎన్నికల సమరంలో 14 మంది పోటీలో ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజైన బుధవారం ఏడుగురు నామినేషన్లు ఉప సంహరించుకోవడంతో 14 మంది పోటీలో ఉన్నారు. తుంగతుర్తి అసెంబ్లీ స్థానానికి 33 మంది దరఖాస్తులు చేసుకోగా స్క్రూటినీలో 12 మంది దరఖాస్తులు తిరస్కరించబడినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. బరిలో ఉన్న వారి వివరాలు ఇలా ఉన్నాయి. గాదరి కిషోర్‌కుమార్ (బీఆర్‌ఎస్), మందుల సామేలు (కాంగ్రెస్), కడియం రామచంద్రయ్య (బీజేపీ), ఈదుల వీర పాపయ్య (ఎంసీపీఐ యునైటెడ్), కోతి ఇందిర (తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ), పందిరి కృష్ణ (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), ఎస్.అరవింద్‌కుమార్ (ఇండిపెండెంట్), దాసరి బాలస్వామి (డీఎస్పీ), ఆశమల్ల రవిప్రసాద్ (ఇండిపెండెంట్), బొడ్డు కిరణ్ (బహుజన సమాజ్ పార్టీ), గుండెపురి సంజీవ (ఇండిపెండెంట్), ఇటికాల సతీష్ (దళిత బహుజన పార్టీ), రెడ్డిమల్ల సుజాత (ఇండిపెండెంట్), కొంగరి మల్లయ్య (ఇండిపెండెంట్) బరిలో ఉన్నారు.

అయ్యప్పస్వాములకు అన్నదానం హర్షణీయం



పూజల్లో పాల్గొన్న మంత్రి జగదీష్ రెడ్డి



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

భానుపురి : కార్తీక మాసంలో నియమ నిబంధనలు పాటిస్తూ నలభై రోజుల పాటు దీక్షలో ఉండే అయ్యప్ప స్వాములకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు, ఇతర దీక్షా స్వాములకు డిసెంబర్ 31 వరకు శబరినగర్ అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నిర్వహించే అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. అయ్యప్ప స్వామి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, అయ్యప్ప స్వామి అందరిని చల్లగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు గండూరి ప్రకాష్, మొరిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ వూర రామ్మూర్తి, మద్ది శ్రీనివాస్ యాదవ్, శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి సభ్యులు అంతటి విజయ్, యర్రంశెట్టి ఉపేందర్, రాచకొండ దేవయ్య, రాచకొండ కృష్ణ, చీపూరి కృష్ణ, వెంపటి పురుషోత్తం, కొండ్లె రంగయ్య, గుండా శ్రీధర్, పందిరి ఉపేందర్, దేశోజు నాని, గాలి కృష్ణ, ఎర్ర వెంకన్న, వెంపటి శబరినాథ్ అయ్యప్పస్వామి మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యం

సూర్యాపేట : కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యమని సూర్యాపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సతీమణి సునీత అన్నారు. సూర్యాపేటలో 5వ, 6వ వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 2014కు ముందు సూర్యాపేట ఎలా ఉండేదో.. ఇప్పుడెలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. రెండుసార్లు బీఆర్‌ఎస్ గెలిస్తేనే ఇంత అభివృద్ధి జరిగిందంటే మళ్లీ గెలిస్తే ఇంకెంత అభివృద్ధి జరుగుతుందో ప్రజలు ఆలోచించాలన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి నాయకత్వంలో పచ్చదనం, పరిశుభ్రతతో పట్టణం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఢిల్లీ పెద్దలు అధిష్టానం అయితే బీఆర్‌ఎస్‌కు తెలంగాణ ప్రజలే అధిష్టానం అన్నారు. నియోజకవర్గంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించాలనేదే జగదీష్ రెడ్డి ఆకాంక్ష అని తెలిపారు.



దురాజ్‌పల్లిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రి సతీమణి గుంటకండ్ల సునీత

కారు గుర్తుకు ఓటేసి మంత్రిని గెలిపిద్దాం

సూర్యాపేట నియోజకవర్గాన్ని అతివేగంగా అభివృద్ధి చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూర్యాపేట న్యాయవాదులు కోరారు. గత ఆరు రోజులుగా వారు పట్టణంలో స్వచ్ఛందంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. బుధవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో బీఆర్‌ఎస్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నల్లగుంట్ల అయోధ్య, సూర్యాపేట బార్ అసోసియేషన్ సభ్యుడు గొండ్రాల అశోక్, సీనియర్ న్యాయవాది తల్లమళ్ల హస్సేన్ మాట్లాడారు. అభివృద్ధిని కొనసాగించాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు తల్లమళ్ల హసేన్, మోదుగు వెంకట్‌రెడ్డి, రేగటి లింగయ్య గౌడ్, పిట్టల వెంకటేశ్వర్లు, జిలకర చంద్రమౌళి, నారాయణ, వెంకట్, హనుమాన్, అబ్దుల్ లతీఫ్, ఇబ్రహీం, రేగటి శంకరయ్య, అనుములపురి సైదులు, మురళీ, చిరంజీవి, వంశీ, శ్రీనివాస్, శ్రీనివాసరావు, డాకా శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

జగదీష్‌రెడ్డితోనే ప్రశాంతమైన వాతావరణం

సూర్యాపేట రూరల్ : గత 9 ఏళ్ల నుంచి సూర్యాపేట నియోజకవర్గంలో ఎలాంటి ఘర్షణలకు చోటు ఇవ్వకుండా ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పిన వ్యక్తి మంత్రి జగదీష్‌రెడ్డి అని, సూర్యాపేట ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జీవిస్తున్నారని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం రత్నపురం గ్రామంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను, సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సూర్యాపేట : ఓట్లు అభ్యర్థిస్తున్న న్యాయవాదులు



రత్నపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

సంక్షేమ పథకాల కోసం బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

- తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషోర్

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి మూడోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని తుంగతుర్తి అసెంబ్లీ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కోరారు. బుధవారం పడమటితండా, కాసర్లపహాడ్, కొమ్మాల, నాణ్యతండా, సూర్యానాయక్ తండా, కోమటిపల్లి, లోయపల్లి, తిమ్మాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. నియోజకవర్గంలో గత 50 ఏళ్లుగా జరగని అభివృద్ధిని కేవలం పదేళ్లలో చేపట్టినట్లు చెప్పారు. ప్రధానంగా ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛైన గోదావరి జలాలను తెచ్చి సస్యశ్యామలం చేసినట్లు తెలిపారు. మూడు జాతీయ రహదారుల నిర్మాణం, ఊరూరుకు రోడ్ల నిర్మాణం చేపట్టానని, అలాగే తుంగతుర్తిలో వంద పడకల ఆస్పత్రి మంజూరు చేయించినట్లు చెప్పారు. గత పదేళ్లలో నియోజకవర్గంలో ప్రధాన సమస్యలు అన్ని పూర్తిగా పరిష్కరించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇంకా మిగిలిపోయిన సమస్యలు పరిష్కారం కావాలంటే తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. పదేళ్లుగా నియోజకవర్గంలో ఎలాంటి రాజకీయ గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణం నెలకొనడాన్ని సూచిస్తూ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ తనయుడు గాదరి మహీత్ శాంతికపోతాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య యాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్, జిల్లా నాయకులు బొడ్డు రామలింగయ్యయాదవ్, మొరిశెట్టి ఉపేందర్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు డి.జ్యోతిరాణి, మాణిక్యం, శాంతమ్మ, ఎంపీటీసీలు బిక్కు నాయక్, గంట సుమలతయల్లయ్య, వల్లపు గంగయ్య, సంజీవనాయక్, చల్లా వేణుధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కాసర్లపహాడ్‌లో మాట్లాడుతున్న తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్



కోడూరులో ర్యాలీలో పాల్గొన్న నాయకులు



కొమ్మాలలో శాంతికపోతాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్ తనయుడు మహీత్

ప్రతి ఓటరు చూపు బీజేపీ వైపే..

- సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని

దురాజ్‌పల్లి : సూర్యాపేట ఓటరు చూపు బీజేపీ వైపు ఉందని బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు నాయకులు బీజేపీ చేరారు. ఆత్మకూర్ (ఎస్) మండలం రామోజీ తండా మాజీ సర్పంచ్ భానోత్ బిక్కునాయక్, సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సంకినేని వెంకటేశ్వర్‌రావు మాట్లాడారు. 10 ఏళ్ల బీఆర్‌ఎస్ పాలనపై ప్రజల్లో విరక్తి వచ్చిందన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి అరాచకాలను అడ్డుకోవాలని ప్రజలు తమ వైపు వస్తున్నారని తెలిపారు. పేటలో బీజేపీ గెలుపు ఖాయమని అన్నారు. పార్టీలో చేరిన వారిలో పసుపుల సమ్మయ్య, ఓర్సు సీతారాములు, దండుగు రవి, రాపని శ్రీను, పసుపుల శ్రీను, ఓర్సు నాగరాజు, దాసరి హుస్సేన్, పసుపుల లింగయ్య, సంపంగి సమ్మయ్య తదితరులు ఉన్నారు.

రేషన్ కార్డులే లేవు.. సన్నబియ్యం ఎక్కడివి

తొమ్మిదేళ్ల పాలనలో పేద కుటుంబాలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని అసమర్థ సీఎం కేసీఆర్ అని, సన్నబియ్యం ఇస్తానంటే ఎట్లా నమ్మాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్‌రావు అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలో బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావును గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వచ్చినప్పుడే సీఎం కేసీఆర్‌కు రాష్ట్ర ప్రజలు, సంక్షేమం, పరిపాలన గుర్తుకు వస్తుందని అన్నారు. సంక్షేమ పథకాల పేరు చెప్పి ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీజేపీ సునామీలో కొట్టుకుపోతాయని, జిల్లా కేంద్రంలో సంకినేని వెంకటేశ్వర్‌రావు విజయాన్ని ఏ శక్తి ఆపలేదన్నారు.



సంకినేని సమక్షంలో బీజేపీలో చేరుతున్న రామోజీతండా మాజీ సర్పంచ్ బిక్కునాయక్



పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న వరుణ్‌రావు

బీజేపీ ప్రభుత్వం వస్తే బీసీ సీఎం

మద్దిరాల : రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తే బీసీకి చెందిన వ్యక్తే సీఎం అని తుంగతుర్తి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. బుధవారం కుంటపల్లి, గోరెంట్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కాప రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబ, పార్టీ మండల అధ్యక్షుడు భూతం సాగర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని ఆయన సతీమణి కడియం సరస్వతి అన్నారు. బుధవారం ఆమె తిరుమలగిరిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వై.దీన్‌దయాళ్, కౌన్సిలర్ హన్మంతు, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, జ్యోతి, సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

జీవాలకు టీకాలు

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాలలో బుధవారం 400 గొర్రెలు, మేకలకు పశు వైద్యసిబ్బంది పీపీఆర్ టీకాలు వేశారు. పెంపకందారులు తప్పనిసరిగా జీవాలకు టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ అర్జున్, వీఎల్‌ఓ కేఎస్‌ఎస్ పద్మ, సిబ్బంది యాకయ్య, యాదగిరి, పెంపకందారులు బడుగుల నర్సయ్య, ఎన్. గంగయ్య, పి. అవిలయ్య, జి. నాగయ్య, పి. వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నూతనకల్ : ఎన్నికల ప్రచార కార్యక్రమాలతోపాటు పోలింగ్ సమయంలో అసాంఘిక చర్యలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ నరేష్ అన్నారు. బుధవారం తాళ్లసింగారం, యడవెల్లి గ్రామాల్లో పోలింగ్ నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సోషల్ మీడియాలో ఒక రాజకీయ పార్టీని, నాయకుడిపై వ్యక్తిగత దూషణను పోస్టు చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన కొనసాగుతున్న పనులు

- మన ఊరు-మనబడి పనుల్లో జాప్యం
- లోపించిన అధికారుల పర్యవేక్షణ
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

ఆత్మకూర్ (ఎస్) : ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపట్టిన మన ఊరు-మనబడి కార్యక్రమం నత్తనడకన సాగుతోంది. ఎంతో ఉన్నత లక్ష్యంతో చేపట్టిన ఈ పథకం ఆచరణలో మాత్రం అమలుకు సాధ్యం కావడం లేదు. నిధుల లేమి, పర్యవేక్షణ లోపం, తదితర కారణాలతో ఇంకా పనులు కొనసాగుతూనే ఉన్నాయి. యుద్ధ ప్రాతిపాదికన పనులు చేపట్టి ఈ విద్యాసంవత్సరం నుంచే అన్ని వసతులతో కూడిన పాఠశాలలను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కానీ ఈ విద్యాసంవత్సరం పూర్తయ్యే నాటికి కూడా పనులు పూర్తయ్యేలా కనిపించడం లేదు.

20 పాఠశాలలు ఎంపిక..

ఆత్మకూరు మండల వ్యాప్తంగా 40 ప్రాథమిక, 6 ప్రాథమికోన్నత, 12 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో నుంచి మొదటగా మన ఊరు – మన బడి కార్యక్రమానికి 20 పాఠశాలలు ఎంపికయ్యాయి. ఇందుకు గాను రూ.34.45 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో 13 ప్రాథమిక, 2 ప్రాథమికోన్నత, 5 ఉన్నత పాఠశాలల్లో మన ఊరు – మనబడి పథకం కింద వసతులను మెరుగుపర్చనున్నారు. అయితే మండలంలోని ఏ పాఠశాలలోనూ పనులు పూర్తయిన దాఖలాలు లేవు. చాలావరకు పాఠశాలల్లో అసలు పనులే ప్రారంభం కాకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనం. ఇక మండల పరిధిలోని ఏపూరు, కోటపహాడ్ గ్రామాల్లోని పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిమిత్తం అధిక మొత్తంలో నిధులను విడుదల చేశారు. ఏపూరు పాఠశాలకు రూ.కోటి, కోటపహాడ్ పాఠశాలకు రూ.80లక్షలతో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణం ఇంకా కొనసాగుతుండడంతో రానున్న విద్యాసంవత్సరానికి గాను అందుబాటులోకి వచ్చే అవకాశముందని స్థానికులు చర్చించుకుంటున్నారు.



ఏపూరులో అసంపూర్తిగా ఉన్న భవనం



కోటపహాడ్‌లో..

అందుబాటులోకి తీసుకురావాలి



మన ఊరు – మన బడి కింద చేపట్టిన భవన నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో సౌకర్యాల లేమితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మొదటి విడత పూర్తి చేసేందుకే ఇంత సమయం తీసుకుంటే అన్ని పాఠశాలల రూపురేఖలు ఎప్పుడు మారుతాయి. వెంటనే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పనులను పూర్తిచేసి అందుబాటులోకి తేవాలి.

– సోనబోయిన ఉపేందర్

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

అర్వపల్లి : రైతులు ధాన్యంలో 17శాతం లోపు తేమ ఉండేలా చూసుకొని కేంద్రాలకు తేవాలని తిమ్మాపురం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నేరెళ్ల సత్యం కోరారు. మండల పరిధిలోని తిమ్మాపురం, జ్యోతులనగర్, కుంచమర్తి, కొమ్మాల, కోడూరు, అడివెంల గ్రామాల్లో బుధవారం పీఏసీఎస్, సెర్ప్, ఎన్‌డీసీఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి శుభ్రం చేసి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీసీఎంఎస్ నిర్వాహకుడు చిర్రబోయిన వెంకన్న, రైతులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలిస్తున్న ఏఈఓ

విద్యార్థులకు వైద్యపరీక్షలు

నాగారం : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కే డాక్టర్లు స్పందన, గౌతంలు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల ఎత్తు, బరువును పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ చిప్పలపల్లి మల్లేష్, ప్రధానోపాధ్యాయుడు వర్దెల్లి మల్లయ్య, ఉపాధ్యాయులు వెంకటమల్లు, వీరేష్, ఫార్మసిస్ట్ సతీష్ పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

సూర్యాపేట : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి , కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ అంజాద్ అలీ, వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం వార్డుల్లో ఉండాలని తెలిపారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

సూర్యాపేట పట్టణంలోని 14వ వార్డులో రిటైర్డ్ ఉద్యోగులు బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆర్డీఆర్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు భద్రయ్య, లక్ష్మయ్య, లక్ష్మాజీ, పుల్లయ్య, సృజన్, నాగేశ్వర్‌రావు, శ్రీకాంత్, ఉపేందర్, రాజేష్, శ్రీనివాస్, మల్లయ్య, చొక్కయ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆర్డీఆర్

బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



వర్ధమానుకోటలో ప్రచారం చేస్తున్న కార్యకర్తలు

తిరుమలగిరి : తుంగతుర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బూత్ ఇన్‌చార్జ్, రైతు బంధు కోఆర్డినేటర్ సంకెపల్లి నరోత్తమ్‌రెడ్డి కోరారు. బుధవారం ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.షకీల్, రామ్మూర్తి గౌడ్, యాదగిరి పాల్గొన్నారు.

నాగారం : తుంగతుర్తి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం వర్ధమానుకోటలో ఆ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈరేటి అంజయ్య, చిత్తలూరి యాదగిరి, ఎల్లయ్య, నారాయణ, రాజశేఖర్, వీరారెడ్డి, నోముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ గెలుపును ఆకాంక్షిస్తూ ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన కిషోర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బద్దం ప్రశాంత్‌రెడ్డి, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, బత్తిని లింగయ్య, నకిరేకంటి వెంకన్న, ఇరుగు మధు, సామ సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

సీతారాంపురంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

అర్వపల్లి : మండల పరిధిలోని సీతారాంపురంలో బుధవారం 15 కుటుంబాల వారు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బందెల అర్వపల్లి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బందెల శశికాంత్, ఓర్సు సైదులు, రవి, వెంకన్న, స్వామి, తిరుపతి, యాదగిరి, పరశురాములు, అంజి, చంద్రయ్య, వీరమల్లు, మహేందర్, మేడి వెంకన్న, శ్రీను, సంతు, మహేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.